క్లుప్తంగా

తాడిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



ఎల్కతుర్తి: మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు గొడిశాల కుమారస్వామి శనివారం రాత్రి కల్లు గీసేందుకు తాడిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు మోకు జారీ కింద పడి గాయాలపాలయ్యాడు. తోటి గీత కార్మికులు ఆయన్ను చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

బియ్యం అందజేత



ఎల్కతుర్తి: మండల కేంద్రానికి చెందిన ఎంజాల రామస్వామి ఇటీవలే మృతి చెందగా బాధిత కుటుంబానికి బీజేపీ రాష్ట్ర నేత, హౌస్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఆదేశాల మేరకు ఆ పార్టీ నాయకులు ఆదివారం 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ అనుబంధ గొర్లకాపర్ల విభాగం జిల్లా అధ్యక్షుడు ముష్కె వెంకటేష్, నాయకులు గొడిశాల వినయ్, అంచనగిరి వెంకటరమణ, పెరుకు మధు, శ్రావణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు అగ్నిప్రమాదాల నివారణపై సమీక్ష

పరకాల : ఈ ఏడాది ఎండల తీవ్రత విపరీతంగా ఉంటుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్థానిక ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో నేడు (సోమవారం) అగ్నిప్రమాదాల నివారణ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ టి.శేషాంజన్‌స్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అగ్నిమాపక కేంద్ర, పరకాల పోలీసుల శాఖ ఆధ్వర్యంలో సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యాసంస్థల, ఆస్పత్రుల, హోటళ్ల, వాణిజ్య సముదాయాల యాజమానులు, ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు, బట్టల దుకాణాదారులు తప్పకుండా హాజరుకావాలని సూచించారు.

రచయిత కందకట్ల జనార్దన్‌కు పురస్కారం

శాయంపేట : మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథపాలకుడు, ప్రముఖ రచయిత కందకట్ల జనార్దన్‌కు ఉగాది బహుభాషా కవి సమ్మేళనంలో పురస్కారం లభించింది. హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో చింత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉగాది బహుభాషా కవి సమ్మేళనంలో ఫౌండేషన్ చైర్మన్, ఎనుమాముల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, గాయకుడు, కవి మహమ్మద్ సిరాజోద్దీన్, బిల్లా మహేందర్, టీవీ.అశోక్, అనుమాండ్ల నాగరాజు చేతుల మీదుగా జనార్దన్‌ను శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనార్దన్‌ను ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

శ్వేతార్క ఆలయంలో ప్రత్యేక పూజలు

కాజీపేట: శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని కాజీపేట శ్వేతార్క మూలగణపతి దేవాలయం ఆవరణలో సీతారామచంద్రస్వామి లక్ష్మణ సమేత ఆంజనేయస్వామికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల మంత్రోచ్చరణలతో దేవతామూర్తులకు అభిషేకాలు, అర్చనలు జరిపించారు. ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ప్రత్యేక పల్లకిలో ఊరేగించారు. సీతారామచంద్రులకు మహిళా భక్తులు 21 మంగళ హారతులు పట్టి భజనలు చేశారు. ఉత్సవమూర్తుల ఊరేగింపులో మహిళలు కోలాటం ఆడారు. కల్యాణోత్సవంలో ఉపయోగించడానికి వడ్ల గింజల నుంచి గోటితో తీసిన అంక్షింతలను సిద్ధం చేశారు.

శ్వేతార్కుడిని దర్శించుకున్న సివిల్ జడ్జి

శ్వేతార్క మూలగణపతి ఆలయాన్ని హనుమకొండ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రాపోలు అనిత-మణిరత్నం దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ తర్వాత ప్రత్యేక పూజలు చేయించారు.

మా ప్లాట్లు లాక్కుంటున్నారు

హసన్‌పర్తి: ఆ కళాశాల కోసం తమ ప్లాట్లు లాక్కుంటున్నారని బాధితులు ఆదివారం ఆందోళన చేశారు. ఆరెపల్లిలోని విజ్ఞాన భారతి స్కూల్ నుంచి నేషనల్ హైవే రోడ్డును కలుపుతూ కుడా ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. అందుకోసం ప్లాట్ల నిర్వాహకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ పనులను అడ్డుకున్నారు. 40ఫీట్ల రోడ్డును 80ఫీట్లకు ఎలా మార్చారని ప్రశ్నించారు. 40 ఫీట్లరోడ్డుతో తాము అనుమతి కూడా తీసుకున్నామని, ఇప్పుడు 80ఫీట్లకు మార్చితే ఉన్న ప్లాటు పూర్తిగా రోడ్డు కింద పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేట్ కళాశాల నిర్వాహకుల ఒత్తిడి వల్ల మ్యాప్ మార్చినట్లు బాధితులు తెలిపారు. పనులు చేపట్టడానికి వచ్చిన కుడా అధికారులు అడ్డగించి నిరసన తెలిపారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రశ్నపత్రం లీక్

- రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఎల్కతుర్తి : రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే టీఎస్‌పీఎస్సీ ప్రశ్నప్రతం లీక్ అయ్యిందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్‌గౌడ్ అన్నారు. పేపర్ లీకేజీకి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో హనుమకొండ-కరీంనగర్ జాతీయ రహదారిపై బీజేపీ నాయకులు ఆదివారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా భరత్‌గౌడ్ మాట్లాడారు. పేపర్ లీకేజీ ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని, పరీక్షలకు హాజరైన యువతకు లక్ష రూపాయలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్, నాయకులు ఎర్రగొళ్ల శ్రీనివాస్, నాయకులు జనగాని కిష్టయ్య, ఆడెపు శ్రీవర్ధన్, ముష్కె వెంకటేష్, నాంపల్లి అశోక్, చిదురాల వెంకటేష్, దేవేందర్‌రెడ్డి, పెరుకు మధు, వినయ్‌గౌడ్, వెంకటరమణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలను పాటించాలి



ఆత్మకూరు : వాహనాన్ని తనిఖీ చేస్తున్న సీఐ కుమార్



దామెరలో..

ఆత్మకూరు : వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సీఐ కుమార్ కోరారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై పోలీసులు ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ చలాన్లు చెల్లించాలి

దామెర : వాహనాలపై పెండింగ్‌లో ఉన్న చలాన్లను వెంటనే చెల్లించాలని ఎస్సై ముత్యం రాజేందర్ కోరారు. మండలంలోని ఓగ్లాపూర్ గ్రామ సమీపంలోని పవర్ గ్రిడ్ వద్ద జాతీయ రహదారిపై ఆదివారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా చలాన్లు పెండింగ్‌లో ఉన్న వాహనదారులకు ఎస్సై రాజేందర్ కౌన్సిలింగ్ చేసి మాట్లాడారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. డ్రంకెన్ డ్రైవ్ చేసిన వారికి జైలు శిక్షతోపాటు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్సైలు సిద్దయ్య, రాజు, హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, సిబ్బంది అశోక్, రమేష్, శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

'మిషన్ భగీరథ' లీకేజీ షరా మామూలే



శాయంపేట : మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహ మూలమలుపు వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కావడం షరామామూలే అంటూ ప్రజలు మండిపడుతున్నారు. ఆ ప్రదేశంలో పైపులైన్ జాయింట్ వద్ద లీకేజీ కావడంతో ఇప్పటికే 20 సార్లకుపైగా మరమ్మతు పనులు చేపట్టారు. తాజాగా ఆదివారం నాడు లీకేజీ ఏర్పడి నీటితో నిండిపోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భగీరథ పైప్‌లైన్ లీకేజీకి పకడ్బందీగా మరమ్మతు చేసి లీకేజీలు కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్ఎంపీల సాయం



నడికూడ : మండలంలోని కొకొండ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు మహ్మద్ సాదిక్ పాషా తల్లి అనారోగ్యంతో శనివారం మృతి చెందగా బాధిత కుటుంబానికి ఆర్ఎంపీలు రాజిరెడ్డి, రమేష్, శోభన్, సురేష్, రతీష్, సాగర్ రూ.5 వేలు సాయం అందించారు. తొలుత బాధిత కుటుంబాన్ని ఆర్ఎంపీలు పరామర్శించారు.

నేడు ఎక్సైజ్ వాహనాల వేలం

పరకాల : పరకాల పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు నేడు (సోమవారం) స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో వేలం పాట నిర్వహించనున్నట్టు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరకాల సీఐ కె.జగన్నాథరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టాటా ఇంట్రా మీ 20. ఇండికా కారు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, పల్సర్, డిస్కవర్, హీరో సీడీ 100, స్ప్లెండర్, టీవీఎస్ ఎక్సెల్, గ్లామర్, హీరో హోండా, హెఎఫ్ డీలక్స్, బజాజ్ ప్లాటిన, టీవీఎస్ జూపిటర్, స్పోర్ట్స్ మొదలైన వాహనాలను వేలం వేస్తామన్నారు. వరంగల్ రూరల్ డీపీఈఓ ఆర్.లక్ష్మణ్‌నాయక్ పర్యవేక్షిస్తారని, ఉదయం 11 గంటలకు వేలం ఉంటుందని పేర్కొన్నారు.

'సేవారత్న'కు సామాజిక కార్యకర్త ఎంపిక



అవార్డు ఎంపిక పత్రం అందుకుంటున్న రాజేష్

ధర్మసాగర్ : మండలంలోని తాటికాయల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, జర్నలిస్ట్ బొల్లెపాక రాజేష్ సేవా రత్న జాతీయ అవార్డుకు ఎంపికైనట్టు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయంలో బొల్లెపాక రాజేష్‌కు అవార్డు ఎంపిక పత్రాన్ని ఆదివారం అందచేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడారు. రాజేష్ చేస్తున్న ప్రజాసేవను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్టు తెలిపారు. ఏప్రిల్ 2న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగనున్న బహుజన సాహిత్య అకాడమీ 5వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్‌లో రాజేష్ అవార్డు అందుకోనున్నారని చెప్పారు. అవార్డుకు ఎంపిక చేసిన జాతీయ కమిటీ సభ్యులకు, జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణకు రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు మల్లగళ్ల మల్లేష్ గౌతమ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాదేవి రమేష్ పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న 'చలో ఢిల్లీ' : ఏఐకేఎస్



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మడిగె నాగరాజు

ఐనవోలు : ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆల్ ఇండియా కిసాన్ సంఘ్ (ఏఐకేఎస్) మండల అధ్యక్షుడు మడిగే నాగరాజు తెలిపారు. ఆ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను మండల కేంద్రంలో నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కూలీల ఉపాధి దెబ్బతీసే విధానాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కిసాన్ మజ్దూర్ సంఘర్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గ్రామాల్లో పర్యటించి చలో ఢిల్లీ ప్రాధాన్యాన్ని వివరిస్తూ రైతులను చైతన్యవంతం చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మేకిరి మోహన్‌రావు, కూస చిరంజీవిరెడ్డి, కొనకటి శంకర్ రెడ్డి, మెరుగు రవీందర్, పెంత లింగారెడ్డి, చెంచు కుమార్, కుసుంబ మోహన్‌రావు, పెంతల అశోక్ రెడ్డి, బరిగల రమేష్, గూడ ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలను మోసగించేందుకే పాదయాత్ర'



మాట్లాడుతున్న గజ్జెల సురేష్

ఎల్కతుర్తి: హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలను మోసగించేందుకే బీజేపీ నాయకుడు జన్నారపు సురేందర్‌రెడ్డి (జేఎస్ఆర్) పల్లెనిద్ర కార్యక్రమం చేపడుతున్నారని దళిత యువ నాయకుడు గజ్జెల సురేష్ ఆరోపించారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జేఎస్ఆర్‌కు ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి, అనుభవం లేవని చెప్పారు. పల్లెనిద్ర ఎజెండా ఏంటో చెప్పాలన్నారు. ఇప్పటివరకు దళితల సమస్యలపై ఎన్ని పోరాటాలు చేశావని, ఎన్ని పరిష్కరించావని ప్రశ్నించారు. కేవలం పబ్లిసిటీ కోసమే పలు కుటుంబాలకు 50 కిలోలు చొప్పున బియ్యం ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రవర్తన బాగాలేక జేఎస్ఆర్‌ను బీఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరించారని చెప్పారు. పల్లెనిద్ర కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకొని నువ్వు ఏం చేశావన్నారు. డబ్బుతో కూడిన రాజకీయాన్ని మానుకొని ప్రజాసమస్యలపై పోరాడాలని హితవు పలికారు. సమావేశంలో దళిత నాయకులు బొల్లంపల్లి రాజు, తాళ్లపల్లి పవన్, అంబాల రాజ్‌కుమార్, సంపత్, స్వామి, రాహుల్, భిక్షపతి, భాస్కర్, సాల్మన్, మల్లికార్జున్, మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించి ఆదరించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

హసన్‌పర్తి: మరోసారి బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించి.. ఆదరించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ వేడుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఆత్మీయ సమ్మేళనాలకు ఆదివారం శ్రీకారం చుట్టారు. 56వ డివిజన్‌లో ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాష్ట్రంలో మూడవ సారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. కేంద్రంలో బీజేపీ పార్టీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు మత విద్వేషాలను రెచ్చగొడుతూ, యువతను పక్కదారి పట్టిస్తూ శాంతి భద్రతలను భంగం కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈక్రమంలో అలాంటి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మణీంధర్‌నాథ్, అటికం రవీందర్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి లోకిని చందర్, సాంబయ్య నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కళ్యాణ్‌నాయక్, సాయికుమార్ పాల్గొన్నారు.

సమర్థులకు పార్టీలో గుర్తింపు ఖాయం

- జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు



మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీరాములు

ఐనవోలు : బీఆర్ఎస్ పార్టీలో సమర్థవంతంగా పని చేసే వారికి రాబోయే ఎన్నికల్లో గుర్తింపు లభించడం ఖాయమని జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు తెలిపారు. మండలంలోని నందనం గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన ఆ పార్టీ మండల సమన్వయ కమిటీ సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా అనేక పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి చేస్తోందని తెలిపారు. పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని శ్రేణులకు సూచించారు. వివిధ పథకాల ద్వారా గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. రానున్న సంవత్సరంలో స్కూల్ బిల్డింగ్ నిర్మింపజేయడంతోపాటు గ్రామంలో డ్రైనేజీలు తన నిధులతో చేపడతానని హామీ ఇచ్చారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ 100 ఓట్ల ఇన్‌చార్జ్‌లు గ్రామసమస్యలపై నివేదిక ఇచ్చారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పలు పనులను ఎమ్మెల్యే అరూరి రమేష్ దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించనున్నట్లు చెప్పారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టేలా పార్టీ అనుబంధ సోషల్ మీడియా విభాగం నాయకులు వేగంగా స్పందించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంపుల మోహన్, సొసైటీ వైస్ చైర్మన్లు తక్కళ్లపెల్లి చందర్‌రావు, మాదాసు బాబు, నాయకులు బుర్ర రాజశేఖర్, మిద్దెపాక రవీందర్, వడిచర్ల శ్రీనివాస్, దుప్పెల్లి కొంరయ్య, జన్నపురెడ్డి దేవికారెడ్డి, మరుపట్ల నరేష్, గూబ అరుణ్‌కుమార్, సర్పంచ్ యాకర మంజుల, యాదగిరి, లవన్, సుదర్శన్, రాజశేఖర్, రవి, దేవదాసు, సత్యం, యుగంధర్, శ్రీనివాస్, ఏలియా, సుధాకర్, రవీందర్, సీహెచ్ రవీందర్, ప్రణీత్, రమేష్, రేణుక, సోమయ్య, రవి, రాజు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోండి

ఐనవోలు : మండలంలోని నందనం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బీఆర్ఎస్ పార్టీ సమీక్షా సమావేశం నిర్వహించిన నేపథ్యంలో బాధ్యులపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు సమ్మెట మహేందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆయనవిలేకరులతో ఆదివారం మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్ నాయకులు సమావేశం నిర్వహించారని చెప్పారు. పాఠశాలల్లో రాజకీయ పార్టీలు సమావేశాలు నిర్వహించకూడదన్న నిబంధనను అధికార పార్టీ నాయకులు ఉల్లంఘించారని తెలిపారు. పాఠశాలలో పార్టీ కండువాలు కప్పుకుని బీఆర్ఎస్ నాయకులు సమావేశం నిర్వహించారని వివరించారు. బీఆర్ఎస్ మీటింగ్‌కు హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులపై చర్యలు తీసుకోవాలని పోలీసు, విద్యా, సంబంధిత ఇతర శాఖల అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

అవయవదానంతో మరొకరికి ప్రాణదానం



కార్యక్రమంలో విజయ్‌చందర్‌రెడ్డి, తదితరులు

దామెర : అవయవవానంతో మరొకరికి ప్రణదానం చేయొచ్చని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించిన మన్‌కీబాత్ కార్యక్రమాన్ని మండలంలోని పులుకుర్తిలో టీవీ ద్వారా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం వీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విజయ్‌చందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అవయవదానంపై సమాజంలోని ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తద్వారా సమాజ చైతన్యానికి బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరాంరెడ్డి, ఆర్టీఐ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్‌కుమార్, బీజేవైఎం జిల్లా కోశాధికారి సూర చందర్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు పెంచాల జగన్, సీనియర్ నాయకుడు పెంచాల రమణయ్య, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు ఎదులాపురం శ్రీనాథ్, మందాటి శ్రీకాంత్, బూత్ కమిటీల అధ్యక్షులు పెరుక వేణు, కొశెట్టి ప్రశాంత్, దుబాసి నాగరాజు పాల్గొన్నారు.

వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న శివప్రసాద్

ఆత్మకూరు : వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్యవైశ్య సంఘం ఉమ్మడి ఆత్మకూరు మండల అధ్యక్షుడు నాగబండి శివప్రసాద్ ఆకాంక్షించారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి సభ్యులు ఐకమత్యంతో కృషి చేయాలని సూచించారు. వైశ్యులు విద్యా, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, రాజకీయ, ఇతర రంగాల్లో రాణించాలని సూచించారు. రాష్ట్రంలోనూ, దేశంలోనూ వైశ్యులు సామాజిక సేవల్లో ముందుంటున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే రాజకీయ పార్టీలు సైతం వైశ్యులకు అసెంబ్లీ, నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తున్నాయని తెలిపారు. సమాజంలోని పేద వైశ్యులను ఆదుకునేలా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆ దిశగా చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వల్లాల రాజమౌళి, కొడకండ్ల రాంచంద్రమూర్తి, జూలూరి కృష్ణమూర్తి, అకినపల్లి రవిందర్, గంప సదానందం తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురం మార్కెట్‌లో పశువుల స్వైర విహారం

- మోడల్ మార్కెట్‌లో నిర్మించని క్యాటిల్ డ్రాప్స్
- కానరాని భద్రతా చర్యలు
- దృష్టి సారించని అధికారులు, పాలకులు



మార్కెట్‌లో పశువుల స్వైర విహారం



క్యాటిల్ డ్రాప్స్ లేని కూరగాయల మార్కెట్ గేట్

వరంగల్: వరంగల్ లక్ష్మీపురంలోని మోడల్ కూరగాయల మార్కెట్‌లో పశువులు స్వైర విహారం చేయడంతో వ్యాపారులు, వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. పాత కూరగాయల మార్కెట్‌కు గేట్లు లేకపోవడంతో పశువుల రాకపోకలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. మోడల్ మార్కెట్‌లోని కమీషన్ వ్యాపారులతో పాటు కవర్‌షెడ్‌తో పాటు ప్లాట్లలో సుమారు 230మంది చిల్లర వ్యాపారులు కూరగాయలు విక్రయిస్తున్నారు. వారితో పాటు రైతుబజార్ వద్ద మోడల్ మార్కెట్ చుట్టూ మరో 200మందికి పైగా కూరగాయలు అమ్ముతారు. ఉదయం వేళలో తాజా కూరగాయలు విక్రయించిన అనంతరం నాణ్యతలేని, కుళ్లిపోయిన కూరగాయలను వ్యాపారులు రోడ్లపై పారబోస్తుండంతో వాటిని తినేందుకు మార్కెట్‌కు పశువులు వరుస కడుతున్నాయి.

తగినంత మంది సెక్యూరిటీ గార్డులు లేరు

నిత్యం సుమారు 5వేల మందికి పైగా వినియోగదారులు ఈ మార్కెట్‌కు వస్తుంటారు. ఎక్కడపడితే అక్కడ కూరగాయలు పడవేయడంతో వాటిని తినేందుకు మూగజీవాలు వస్తున్నాయి. ఐదు గేట్లు పెట్టిన అధికారులు గేట్‌కు ఒక్కరి చొప్పున సెక్యూరిటీ గార్డులను నియమించలేదు. కేవలం నలుగురు సెక్యూరిటీ గార్డులను మోడల్ మార్కెట్‌కు కేటాయించడంతో నియంత్రణ లేకుండా పోయింది. గతంలో పశువుల దాడిలో హమాలీ నాయకుడు ఆస్పత్రి పాలయ్యాడు. అదేవిధంగా ఒక వ్యాపారిపై దాడి చేయడంతో అతని చేయి విరిగింది. అప్పుడు మార్కెట్ అధికారులు పశువులను బంధించి యజమానులను పిలిపించి హెచ్చరించి వదిలేశారు. అనంతరం, పశువులు మళ్లీ మార్కెట్‌లోకి యథేచ్ఛగా వస్తున్నాయి. కింద కూర్చుని వ్యాపారం చేస్తున్న చిల్లర వ్యాపారుల వద్దకు వచ్చి కూరగాయలను పశువులు తింటున్నా దాడి చేస్తాయన్న భయంతో వాటిని కొట్టలేకపోతున్నారు. ఇంత జరుగుతున్నా అదనంగా సెక్యూరిటీ గార్డులను కేటాయించేందుకు అధికారులు, పాలకవర్గ సభ్యులు దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నిర్మించని క్యాటిల్ డ్రాప్స్

ప్రభుత్వ కార్యాలయాల ముందు పశువులు లోపలికి రాకుండా క్యాటిల్ డ్రాప్‌లు నిర్మిస్తారు. సుమారు రూ.6.50కోట్ల వ్యయంతో నిర్మించిన మోడల్ కూరగాయల మార్కెట్‌లో ఐదు గేట్లు ఏర్పాటు చేసి ఆ గేట్ల ముందు క్యాటిల్ డ్రాప్స్‌ను పెట్టకపోవడం విశేషం. క్యాటిల్ డ్రాప్స్ లేకపోవడంతో మార్కెట్‌లోకి పశువులు సంచరిస్తున్నాయి. కనీసం సెక్యూరిటీ గార్డులను గేటుకు ఒక్కరి చొప్పున పెడితే లోపలికి పశువులు రాకుండా ఉండేదని వ్యాపారులు వాపోతున్నారు. అదేవిధంగా మార్కెట్‌లో వాహనాలను ఇష్టానుసారంగా చేస్తున్న పార్కింగ్‌కు అడ్డుకట్ట పడే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇప్పటికైనా క్యాటిల్ డ్రాప్స్ నిర్మించేంత వరకు అదనంగా సెక్యూరిటీ గార్డులను నియమించి పశువుల దాడుల నుంచి కాపాడాలని వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేరేడుపల్లిలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



శాయంపేట : మండలంలోని నేరేడుపల్లిలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 2001-02 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాటి ప్రధానోపాధ్యాయుడు సర్వేశం, ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, పాషా, సంపెట రాఘవులు, ప్రేమానందరెడ్డిలను సత్కరించారు. బొమ్మన రాజు, ఆకుతోట రాజు, మల్లేష్, గువ్వ రాజు, రాణి, రహీమున్నీసా, అనిత పాల్గొన్నారు.